

ఆంకాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- పార్టీ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య

చందంపేట, అక్టోబర్ 25 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ ఎమ్మెల్యేగా మరోసారి రమావత్ రవీంద్రకుమార్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ చందంపేట మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలుపును కాంక్షిస్తూ బుధవారం మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామంలోని ఆంకాలమ్మ దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెల్దేవర్‌పల్లి, పాత తెల్దేవర్‌పల్లి, మోత్య తండా, బొల్లారం, యల్మలమంద, పాత కంబాలపల్లి, కంబాలపల్లి, పొగిళ్ల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్‌నాయక్, మున్నయ్యయాదవ్, రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, అనంతగిరి, లక్ష్మానాయక్, మహాలక్ష్మయ్య, శవ్వ నారాయణ, పచ్చిపాల అంజయ్య, పార్వతీమకట్‌లాల్, దేవానాయక్, రవి, నెహ్రూనాయక్ పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

మాల్, అక్టోబర్ 25 : మండలంలోని కుర్మేడు గ్రామానికి చెందిన బుషిపాక బాలయ్య, గొల్లపల్లి గ్రామానికి చెందిన నల్లవెల్లి రామచంద్రి బుధవారం మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి వారి ఇండ్లకు వెళ్లి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. బీసీసెల్ మండలాధ్యక్షుడు అండెకారు అశోక్ రూ.5వేలు అందించారు. వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ సెక్రటరీ పద్మజ

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ఆలేరు రూరల్, అక్టోబర్ 25 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ సెక్రటరీ పద్మజ సూచించారు. బుధవారం ఆలేరు మార్కెట్ యార్డులో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తేమ, తాలు, చెత్త, మట్టిపెళ్లలు లేకుండా ధాన్యాన్ని శుభ్రపర్చి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. క్వింటాకు రూ.2,203 మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ సెక్రటరీ దివ్య, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎఫ్‌పీఓ డైరెక్టర్ వస్పరి స్వామి, ఏఈఓ శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

### 'గొంగిడి గెలుపు కోసం సమష్టిగా పని చేయాలి'

గుండాల, అక్టోబర్ 25 : రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలంతా సమష్టిగా పని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఖలీల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కోట్లాది రూపాయలు కేటాయించి అభివృద్ధి చేసినట్లు గుర్తుచేశారు. గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపుతోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందనారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు గడ్డమీది పాండరి, సర్పంచులు సైదులు, బాషిరెడ్డి, భిక్షమయ్య, ఎంపీటీసీ మహేశ్, నాయకులు శోభన్‌బాబు, మాధవరెడ్డి, యాదగిరి, పూర్ణచందర్, శ్రీనివాస్, రవి, మెగులాల్, రాంమల్లు, శ్రీనివాస్, వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, స్వామి, నగేశ్, పరశురాములు, లక్ష్మయ్య, సోమన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షోభం

- తెలంగాణలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు
- అభివృద్ధిని కొనసాగించేందుకు బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



గుడిపల్లి ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, చిత్రంలో బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, బిల్యానాయక్

పెద్దఅడిశర్లపల్లి, అక్టోబర్ 25 : కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో రాజకీయ సంక్షోభంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, తెలంగాణలో మాత్రం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఇంటికీ చేరాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఘాట్‌నెమలిపురం, మాదాపురం, భీమనపల్లి, ఘనిపల్లి, పోల్కంపల్లి, ఘనపురం, అక్కంపల్లి, గుడిపల్లి, రోళ్లకల్, చిల్కమర్రి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు అష్టకష్టాలు పడుతున్న విషయం అందరికీ తెలుసని, ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కూడా మోసం చేయాలని ఆ పార్టీ చూస్తున్నదన్నారు. గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు వాటిని అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దేవరకొండ నియోజకవర్గం సంపూర్ణంగా అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి ఇంటికీ బీమా అందించడం ద్వారా ఆయా కుటుంబాలకు ధీమా కల్పించాలని సీఎం కేసీఆర్ సంకల్పించారన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్ల పాలనలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ అభివృద్ధిని కొనసాగించాలంటే ప్రజలందరూ కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యానాయక్, ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, నాయకులు ముచ్చర్ల ఏడుకొండల్, ముత్యంరావు, తెరా భాస్కర్‌రెడ్డి, కటికనేని మాధవరావు, మునగాల అంజిరెడ్డి, తోటకూరి పరమేశ్, శీలం శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మాదాపురంలో ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

### ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రచారం

మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌తో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు గుత్తా అమిత్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తా అమిత్‌రెడ్డి ప్రజలను ఆప్యాయతంగా పలుకరిస్తూ, పథకాలను వివరిస్తూ జనంలో కలిసిపోయారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు అని చెప్పగానే గిరిజనులు దగ్గరకు వెళ్లి పలుకరిస్తూ అభిమానం చాటారు. ప్రతి తండాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ఈప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చేసిన సేవలను అమిత్ వివరించారు.

## ప్రజా ఆశీర్వాద సభకు స్వచ్ఛందంగా తరలిరావాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



ఆలేరు : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరు, అక్టోబర్ 25 : ఈ నెల 29న ఆలేరులో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆలేరులో మహిళలతో మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. సమావేశంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవీవెంకటేశ్, కౌన్సిలర్ మోర్తల సునీతారమణారెడ్డి, మాజీ ఎంపీపీ కసగళ్ల అనసూయ, మాజీ డైరెక్టర్ మొరిగాడి ఇందిర, మందుల విజయ, చిమ్మి భాగ్య, మొరిగాడి సుజాత, బొమ్మెళ్ల రేణుక, చింతకింది రేణుక, ఆలేటి అరుణ, రేణుక, శ్రేయ, రజిత, విజయ, లలిత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

### సభను విజయవంతం చేయాలి

ఆలేరు : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగురనున్నట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ జల్లి నర్సింహులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసి సంతోష్, మొరిగాడి వెంకటేశ్, పత్తి వెంకటేశ్, సంపత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి మొగులగాని మల్లేశంగౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, నాయకులు ఇంద్రారెడ్డి, భిక్షపతి, ఉప్పలయ్య, భానుప్రకాశ్, పూర్ణచందర్‌రాజు, దశరథగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్య, శ్రీనివాస్, అజీమొద్దీన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### భారీగా తరలిరావాలి

మోటకొండూర్ : సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని సభ మండల ఇన్‌చార్జి ప్రతికంఠం పూర్ణచందర్‌రాజు, ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు సర్పంచులు, గ్రామశాఖల అధ్యక్షులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు.